# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి**
**మాజీ సర్పంచులను అరెస్టు చేయడం అన్యాయం**
**మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి**


మాజీ సర్పంచులను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు

రాజాపేట, మే 27 : రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో ఐదు సంవత్సరాల పాటు గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి కోరారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు గాంధీ మార్గంలో ప్రజాభవన్ వద్ద నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్న మాజీ సర్పంచులను ముందస్తుగా ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వం ఒత్తిడి మేరకు సర్పంచులు అప్పులు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.1,500 కోట్ల బిల్లులు పెండింగులో ఉన్నాయని, బిల్లులు అందక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్న ఇంకా బిల్లులు చెల్లించకపోవడం తాజా మాజీ సర్పంచులను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయని అన్నారు. గాంధేయ మార్గంలో ప్రజా భవన్ ముందు చేయ తలపెట్టిన నిరసన దీక్షకు తరలి వెళ్తున్న మాజీ సర్పంచులను పోలీసులు అడుగడుగున అడ్డుతగిలి అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన మాజీ సర్పంచ్ లు గుంటి మధుసూదన్ రెడ్డి, నాగిర్తి గోపిరెడ్డి, చెరుకు విజయకనకయ్యలను అరెస్టు చేయగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్, మాజీ ప్రజా ప్రతినిధుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొంగోని ఉప్పలయ్య గౌడ్, బీఆర్ఎస్ మండల నాయకుడు యమ్మ భాస్కర్, సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం సంఘీభావం తెలిపారు.

### సంస్థాన్ నారాయణపురంలో..

సంస్థాన్ నారాయణపురం, 27: గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజావాణి కార్యక్రమంలో వినపత్రం అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్యగౌడ్ ను పోలీసులు అర్ధ రాత్రి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు సర్పంచుల ఇండ్ల దగ్గర కాపుకాసి అరెస్టు చేయ డం దురదృష్టకరమని అన్నారు. శాంతియుతంగా గాంధీ మార్గంలో పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభు త్వం దృష్టికి తీసుకుపోయినా, విడుదలకు చేయడానికి తగిన చర్యలు తీసుకోకపోగా, సర్పంచులను అర్ధరాత్రి అరెస్టు చేసి నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేయడం కూడా ఒక పాపమైపోయిందని రాష్ట్రంలో నియంత పాలన నడుస్తుందన్నారు. ఎంతో మంది సర్పంచులు అభివృద్ధి పనులు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్ది అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూ.153 కోట్లు విడుదల చేస్తున్నామని చెప్పినా, సర్పంచులకు పెండింగ్ బిల్లులు అందలేదన్నారు. కేవలం కాంట్రాక్టర్లకు ఎస్‌డీఎఫ్ బిల్లులు విడుదల చేసి అవి సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేశామని చెప్పుకోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో తీర్మానాలు చేసి వెంటనే గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరారు.

## బాధితునికి అండగా ఉంటా

**బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్**


చికిత్స పొందుతున్న యాదగిరిని ఆసుపత్రిలో పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్

భువనగిరికలెక్టరేట్, మే 27 : ప్రమాదశాత్తు కింద పడి తీవ్రగాయాల పాలై హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గ్రామ పంచాయతీ కార్మికుడికి అన్ని విధాలా అండగా ఉంటానని బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ ధైర్యాన్ని ఇచ్చారు. మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు పల్లెపాటి యాదగిరి ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రగాయాలై హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం ర్యాకల శ్రీనివాస్ పరామర్శించి బాధితుని కుటుంబాన్ని ఓదార్చి మాట్లాడారు. నిరుపేద కుటుంబానికి చెందిన యాదగిరికి అన్నివిధాలా ఆదుకుంటానని శ్రీనివాస్ తెలిపారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ, 10వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.

## యాదగిరిగుట్టలో పటాన్‌చెరు ఎమ్మెల్యే


యాదగిరిగుట్టలో ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, మే 27: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. మంగళవారం యాదగిరిగుట్టకు చేరుకున్న ఆయన స్వయంభూ పంచనారసింహస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారికి వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## ఖజానా నింపుకోవడానికే అందాల పోటీలు

ఆలేరు టౌన్, మే 27: రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ఖజానా నింపుకోవడానికే మహిళల అందాల పోటీలు నిర్వహించడం, రాష్ట్రం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే, ఎన్నికల్లో ఇచ్చిన నెలకు రూ.2,500 తదితర హామీలను అమలు చేయకుండా మహిళలను అవమానించడం కాదా అని పీఓ డబ్ల్యూ జాతీయ నాయకురాలు వి.సంధ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.మంగళవారం నాడు ఆలేరు లో అందాల పోటీలను వ్యతిరేకిస్తూ పీ ఓ డబ్ల్యూ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గం నిరసన వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి అంటే మహిళలను బజారు కీడ్చడం, అందచందాలను ప్రదర్శించడమేనా అని ప్రశ్నించారు. మహిళల అందాల పోటీలు నిర్వహించడమనేది వ్యాపార దృక్పథం తో మార్కెట్ వ్యాపార ఆర్థిక ప్రయోజనాల కోసమే ఈ అందాల పోటీలని స్పష్టం చేశారు. ఇలాంటి అందాల పోటీలను మహిళలు చైతన్య వంతులై ఎదుర్కోవడానికి మహిళలు ప్రజాస్వామిక,ప్రజా ఉద్యమాల్లో, సమాజ మార్పు కోసం సాగే పోరాటాల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత మాట్లాడుతూ నిత్యం సమాజంలో శ్రామిక మహిళలు కుటుంబ హింసతో పాటు,అనేక అవమానాలు, అత్యాచారాలు,హత్యలతో పాటు శ్రమ దోపిడీకి గురవుతున్నారని,గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ఉపాధి కూలీలు పని స్థలాల్లో సౌకర్యాలు లేక,రోజురోజుకూ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చుతున్నారు.నిధుల కోతకు,జాబ్ కార్డుల రద్దుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుంటే,ఇవి చాలవని నేడు పాలకులు అందాల పోటీల పేరుతో మహిళల మనోభావాలు, ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడం మహిళలను మానసికంగా వేధించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీ ఓ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ సుగుణ, జిల్లా ఉపాధ్యక్షులు పద్మ శశిరేఖ,జిల్లా నాయకురాలు గడ్డం పద్మ, సుంకే సుగుణ, తమ్మడి మాధవి, చిర బోయిన భద్రమ్మ, కొమ్మిడి లత,గడ్డం లక్ష్మి, ధనూజ, చిర బోయిన లక్ష్మి, ఎర్ర మైస మ్మ, దార సుగుణ, కడకంచి అనిత, ముత్తమ్మ, బోయిని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


బూడిద భిక్షమయ్య గౌడ్‌కు వివాహ ఆహ్వాన పత్రికను అందజేస్తున్న భిక్షమన్న యువసేన అధ్యక్షుడు మహ్మద్ గోరేమియా

## వధూవరులను ఆశీర్వదించాలి

ఆలేరు టౌన్, మే 27 : ఆలేరు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఆలేరు టౌన్ మైనారిటీ యూత్ అధ్యక్షుడు అజిత్ పాషా వివాహానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బూడిద భిక్షమయ్య గౌడ్‌ను హైదరాబాదులోని ఆయన నివా సంలో మర్యాదపూర్వకంగా భిక్షమన్న యువసేన అధ్యక్షుడు మహ్మద్ గోరేమియా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ బీఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండ గా ఉంటుందని అన్నారు. మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ది బీ ఆర్ ఎస్ ప్రభుత్వమని , కార్యకర్తలు అంతా ఐక్యమ త్యం గా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో ఆలేరు భిక్షం అన్న యువసేన అధ్యక్షు డు మహ్మద్ గోరేమియా, ఆలేరు టౌన్ యూత్ మాజీ అధ్య క్షులు సీస ప్రవీణ్, మోర్తాల సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో వైద్య కళాశాల భవనం వెంటనే నిర్మించాలి

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జహంగీర్**

యాదగిరిగుట్ట, మే 27: గత ప్రభుత్వ హయాంలో యాదగిరిగుట్టకు మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణాన్ని చేపట్టి వైద్య విద్యార్థులకు తరగతులు నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని మైలారీ గూడెంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో సీపీఎం జిల్లా రాజకీయ తరగతుల జయప్రదం చేయాలని కోరు తూ ఆహ్వాన సంఘం ఏర్పాటుకు పట్ట ణ, మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవో నంబర్ 85 ను విడుదల చేసి గుట్టకు వైద్య కళాశాలను మంజూరు చేసినా ఇప్పటి వరకు శంకుస్థాపన చేయకపోవడం సరైంది కాదన్నారు. పట్టణంలో పాతగుట్టకు వెళ్లాలంటే ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. వెంటనే దాతారుపల్లి వరకు బీటీ రోడ్డు వేయాలని అన్నారు. జూన్ 9,10,11 వ తేదీల్లో పట్టణంలో జరిగే సీపీఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేసేందుకు ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశామన్నారు. ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షుడిగా కల్లూరి మల్లేశం, అధ్యక్షుడిగా బబ్బూరి పోశెట్టి, ప్రధాన కార్యదర్శిగా నూకల భాస్కర్‌రెడ్డి, కోశాధికారిగా షరీఫ్, ప్రచార కార్యదర్శిగా గడ్డం వెంకటేశం, మీడియా ఇన్‌చార్జిగా పేరబోయిన నర్సిం హ్మను నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజుగౌడ్, కల్లూ రి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఒత్తిడితోనే విద్యుత్ సరఫరా నిలిపివేత

యాదగిరిగుట్ట, మే27: కాటేపల్లి ప్రీమియర్ ఎక్స్‌ప్లోజి వ్ కంపెనీకి విద్యుత్ సరఫరా కాకుండా చేయడంలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హస్తం ఉందని, ఆయన ఒత్తిడితోనే అధికారులు కంపెనీకి విద్యుత్ సరఫరాను నిలిపివేశారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్‌గౌడ్ ఆరోపించారు. యాజమాన్యాన్ని భయపెట్టి రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని వస్తున్న ఆరోపణలపై స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళ వారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీజేపీ కార్యాల యంలో మీడియాతో మాట్లాడారు. కాటేపల్లి పీఈఎల్ లోని పేలుడు ఘటనలో మృతి చెందిన కార్మికులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందజేయాలని కోరారు. కంపెనీ మూతపడేలా చేసి, కార్మికులను రోడ్డున పడేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు అనుమానాలు వస్తున్నాయన్నారు. వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి, కార్మికులకు ఉపాధిని కల్పించాలని అన్నారు. బీజేపీ జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా నాయకుడు పీసరి తిరుమల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చంద్రమౌళి, పట్టణ ప్రధాన కార్యదర్శి భానుచందర్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నరేశ్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సమస్యలు పరిష్కరించాలి

బొమ్మలరామారం,మే 27: మండల వ్యాప్తంగా పెండింగ్‌లో భూసమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు ఆధ్వర్యంలో సీపీఎం నాయకులు తహసీల్దార్ శ్రీనివాస్ రావు మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఆయన మాట్లాడుతు నిరుపేద రైతు లు భూ సమస్యల పరిష్కరం కాకుండా తహ సీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.మండల కేంద్రం లోని సర్వేనెం 50లో రైతులకు పట్టాలు ఇచ్చి నప్పటికి భూమిని మాత్రం అధికారులు చూపించడం లేద ని అన్నారు. భూసమస్యలు పరిష్కరించ కుంటే సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.

### చేనేత సంక్షేమ పథకాలు ప్రతి కార్మికునికి అందివ్వాలి

ఆత్మకూరు(ఎం),మే27: చేనేత సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి చేనేత కార్మికునికి అందివ్వాలని చేనేత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్స్ అన్నారు. మంగళవారం మండలంలోని రాఘవాపురంలో చేనేత కార్మికులకు సంఘం సభ్యత్వాలను అందజేసి మాట్లాడుతూ.. నూలు, రంగుల ధరలు పెరిగి నేసిన బట్టలు అమ్మకాలు లేక చేనేత కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నేరవేర్చాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు బిక్షపతి, సోమరాజుపాల్గొన్నారు.

# టీజేఎఫ్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీజేఎఫ్ నాయకులు

ఆలేరు టౌన్, మే 27 : 25 వసంతాలు పూర్తి చేసుకున్న టీజేఎఫ్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని యాదాద్రి జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుడక రామకృష్ణ కోరారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నాయకులు ఈ నెల 31న హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులోని జల విహార్‌లో జరిగే రజతోత్స వ సభను విజయవంత చేయాలని మంగళవారం వారు మాట్లాడారు. తెలంగాణ కోసమే జర్నలిస్టులు అనే నినాదంతో ఆ నాడు సీనియర్ ప్రాతికేయులు అల్లం నారాయణ టీజేఎఫ్ సంస్థను స్థాపించారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని నలుమూలల నుండి జర్నలిస్టులంతా ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. తెలంగాణ జర్నలిస్టులు ఫోరం 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈ నెల 31న జరిగే రజతోత్సవ సభను విజయవంత చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల గౌరవ అధ్యక్షులు జూల శ్రీధర్, ఆలేరు మండలాధ్యక్షులు గుండు మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరె . భాను ప్రసాద్, దడిగె రమేష్, దూడల సాగర్, సిరిగిరి స్వామి, మల్లిగారి శ్రీనివాస్, సాయిరాం, చింతకింది వెంకటేశ్వర్లు, గుండు మధుసూదన్, ఆరె. సాయిగౌడ్, సుధీర్ , నరేశ్ పాల్గొన్నారు.

### టీజేఎఫ్ రజతోత్సవ సభకు తరలివెళ్లాలి

భువనగిరి అర్బన్, మే 27: ఈ నెల 31న హైదరాబాద్‌లోని జలవిహార్‌లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు జూకంటి అనిల్, ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణలు అన్నారు. మంగళవారం పట్టణంలోని రైతుబజార్ ముందు రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో సీనియర్ పాత్రికేయులు అల్లం నారాయణ సారథ్యంలో ఏర్పాటు చేసిన టీజేఏఫ్ యూనియన్ 25 వసంతాలు పూర్తి చేసుకున్న క్రమంలో రజతోత్సవ సభను నిర్వహిస్తున్నారని, ఈ సభకు జిల్లాలోని జర్నలిస్టులు తరలివెళ్లి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కందుల శ్రీనివాస్, గంధమల్ల రాజు, మహ్మద్ ఖాజా, బూడిద శ్రీహరి, కేతావత్ తిరుపతినాయక్, గడ్డమీది చంద్రం, సంజీవరావు, కురుమిండ్ల రాజు, బోయిని మల్లేశ్, పిన్నింటి బలరాం రెడ్డి, మహేందర్, స్వామి పాల్గొన్నారు.


టీజేఎఫ్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీయూడబ్ల్యూజే (హెచ్143) యూనియన్ జిల్లా నాయకులు

### దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

ఆలేరురూరల్, మే 27: రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ ఇవ్వాలని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొడిదల నరేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇందిరమ్మ కమిటీలతో సంబంధం లేకుండా దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో దివ్యాంగులు కారింగుల యాదగిరి, భువనగిరి నర్సింగరావు, జాల రాంరెడ్డి, అన్వర్ తదితరులున్నారు.

## కలెక్టరేట్ వద్ద ధర్నా విజయవంతం చేయాలి

రాజాపేట, మే 26 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి పనిని కల్పించాలని, రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని ఈనెల 30న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. మంగళవారం రాజాపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తుందని అన్నారు. ఉపాధి హామీలో కొత్త కొత్త జీవోలు, రూల్స్ తెచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. చట్టంలో దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త జాబ్ కార్డులు, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పార, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని ఉన్నా ఇవ్వడంలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ఫిర్యాదుల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు(ఎం),మే27 : భూభారతి చట్టం అమలులో భాగంగా మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భాగంగా రైతుల నుంచి వచ్చిన భూసమస్యల గురించి వచ్చి ఫిర్యాదులను తొందరగా పరిష్కరించాలని ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. కోర్టు వివాదాలు లేని భూసమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఈసందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ లావణ్య, డిప్యూటీ తహసీల్దార్ సఫియుద్దీన్ పాల్గొన్నారు.

### రైస్ మిల్లులో బీహార్ కూలి మృతి

భూదాన్‌పోచంపల్లి, మే 27 : రైస్ మిల్‌లో తవుడు జామై గొట్టపు పైపును కొట్టగా ఐరన్ రేకులు కుప్పకూలి బీహార్ కూలికి తీవ్ర గాయాలై ఆసుపత్రికి తరలించగా మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని పిల్లాయిపల్లి గ్రామ పరిధిలో ఇంద్రకీలాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో బీహార్ రాష్ట్రానికి చెందిన కుమోద్‌కుమార్ కూలి పని చేస్తున్నాడు. శనివారం సాయంత్రం తవుడు వచ్చే గొట్టపు పైపు నందు తవుడు జామై ఉండగా పారతో ఐరన్ పైపును గట్టిగా కొట్టగా గొట్టపు పైపు దానిపై ఉన్న ఐరన్ రేకులు ఒక్కసారిగా అతనిపై కుప్ప కూలాయి. అతని తలకు ఎడమ చేతికి తీవ్ర గాయాలు కాగా బాధితున్ని చికిత్స నిమిత్తం హయత్‌నగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బాధితున్ని పరీక్షించి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి వరుస అయిన రాజుకుమార్‌యాదవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై కంచర్ల భాస్కర్‌రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని బీహార్‌కు తరలించారు. మృతుడికి రూ.10 లక్షల నష్టపరిహారం అందించాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు.


మంగ భవాని అనే గర్భిణి ఇంటిని సందర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్న జిల్లా కలెక్టర్

## ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు తల్లీబిడ్డలకు ఆరోగ్యకరం : కలెక్టర్

వలిగొండ, మే 27 : గర్భిణులు ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవం చేసుకోవడం తల్లీబిడ్డలకు ఆరోగ్యకరమని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మండలంలోని సుంకిశాల గ్రామంలోని మంగ భవాని అనే గర్భిణి ఇంటిని అమ్మ భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లా స్థాయి వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సందర్శించి గర్భిణుల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణి మంగ భవాని ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని పౌష్టికాహారం తీసుకోవాలని, సమయానికి భోజనం చేయాలని, మానసిక ఒత్తిడి లేకుండా చూసుకోవాలని, ఐరన్‌లోపం లేకుండా ఆకుకూరలు, పండ్లు, పాలు, తీసుకోవాలని సూచించారు. అనంతరం న్యూట్రిషన్ కిట్లు అందజేశారు.

### ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్

వలిగొండ, మే27: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం మండలంలోని నాగారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అధికారులతో మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమై వర్షాలతో రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేయాలని, తూకాలు వేసిన ధాన్యం బస్తాలను వెంటనే మిల్లులకు తరలించాలని లారీల కొరత, హమాలీల కొరత లేకుండా చూడాలని, మిల్లర్లు ధాన్యం దిగుమతి విషయంలో రైతులను ఇబ్బందులు పెట్టకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఆర్ఐలు కరుణాకర్‌రెడ్డి, నగేష్, రైతులు పాల్గొన్నారు.


నాగారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని అధికారులకు సూచిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి.

**NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE**
(C/o. NCL Industries Limited - Nagarjuna Cement)
Simhapuri, Mattampally Mandal, Suryapet District – 508204

**WALK-IN INTERVIEW**

**Teachers** for **Physical Science (High School), Mother Teather, Computer Instructor, P.E.T. – B.Ed Graduates** in relevant subjects having a minimum of 2 years' experience in reputed Schools.

**Vice-Principal** having B.Ed and minimum 3 years experience in similar position of reputed schools.

Candidates meeting the above criteria may **walk-in** for an interview, with their testimonials between **8.30 am and 5.00 pm on 28th, 29th & 30th May 2025** at **NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE** Simhapuri, Mattapalli Village Mattampally Mandal, and Suryapet District – 508204.
Contact No: +91 9490436818 or +91 7997991494.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**పేరు మార్పు**
నేను అనగా ముక్కంల్ల హోజస్వ యాదవ్, S/o. యదమల్ల్, వయస్సు:12 సం||లు, R/o.H.No.1-1, గ్రా|| రేపాక, అడ్డగూడూరు మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా వాసిని నేను నా యొక్క పేరును ముక్కంల్ల రిషి హర్తిక్ యాదవ్‌గా మార్చుకోవడమైనది గమనించగలరు.

**PLOT FOR SALE**
★ సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

**WANTED TEACHERS**
**Wanted Teachers:** Devarakonda, Mathes, English, Social, Hindi, Science, Contact: 9603864518.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ: 9182777625, 9182777635 | | దేవరకొండ: 9182777635 |
| హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638 |
| మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638 |